# సర్వసారోపనిషత్తు

– డా. పైడిపాటి వేంకటా చలపతి

**ఉపోద్ఘాతము :**

సర్వసారోపనిషత్ నిరాలంబము. పరమరహస్యమైనది. వజ్రసూచిక వలె సాక్షాత్ తత్త్వమును ప్రతిపాదించునది. తేజో–నాద–బిందు–ధ్యానవిద్యాప్రతిపాదకము. ఆత్మతో సంయోగతత్త్వమును బోధించునది. ఇలా సర్వ ఉపనిషత్తులసారమై ఉన్నది ఈ ఉపనిషత్. భక్తిజ్ఞానయోగసంపత్తి కలిగిన శిష్యుదు తత్త్వదర్శి అయిన సద్గురువును సమీపించి ఆత్మశాస్త్రమును పరిప్రశ్నిస్తున్న విధంగా గురుశిష్య సంవాదరూపంగా ఈ ఉపనిషత్ చెప్పబడింది. శిష్యుదు తన సందేహాలను ఇలా అడుగుతూ ఉన్నాదు.

కథం బంధః ? – బంధము ఎట్టిది ? కథం మోక్షః ? – మోక్షము ఏవిధంగా ? కా విద్యా ? – ఏది విద్యా ? కా అవిద్యా ? – ఏది అవిద్యా ? జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయం చ కథమ్ ? – జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయముల యొక్క స్వరూపస్వభావములు ఎట్టివి ? అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాః కథమ్ ? – అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ అను పంచకోశములు ఏవై ఉన్నాయి ? కర్తా, జీవః, పంచవర్గః, క్షేత్రజ్ఞః, సాక్షీ, కూటస్థః, అంతర్యామీ చ కథమ్ ? – కర్త, జీవుడు, పంచవర్గము, క్షేత్రజ్ఞుడు, సాక్షీ, కూటస్తుడు, అంతర్యామీ అన్న పేర్లతో ఎవరిని ఉద్దేశ్యంగా తెలుపుతున్నారు ? ప్రత్యగాత్మా, పరమాత్మా, మాయా చ ఇతి కథమ్ ? – ప్రత్యగాత్మ, పరమాత్మ ఎవరు ? మయా అనగా ఏమి ? కిం బ్రహ్మ ? కతి పదార్థాః ? కా మాయా చ ? – బ్రహ్మము అనగా ఏది ? పదార్థము అనగా ఏమి ? మాయ ఎక్కడిది ?

ఈ విశేషాలను అధ్యాత్మశాస్త్రదృష్ట్యా సర్వసారమైన ఈ ఉపనిషత్తును శిష్యునికి తెలియజేస్తున్నారు. ఈ ప్రశ్నలన్నీ తత్త్వదర్శకములు, రహస్యములలో కెల్లా రహస్యమైనవి, జీవుని సహజరూపమైన బ్రహ్మకు సంబంధించినవే.

- **బంధము** – ఆత్మకు ఇతరములైన కల్పిత విషయముల పట్ల గల అభిమానమే బంధము.
- **మోక్షము –** ఆత్మస్వరూపుడైన నాకు బంధము ఏ మాత్రము ఉందదు అన్న నిశ్చితావగాహనయే మోక్షము.
- **విద్యా –** దృశ్యాభిమానమునకు సంబంధించిన వృత్తులు ఏ ఏ జ్ఞాన, యోగ, భక్తి అభ్యాసములచే ప్రవృత్తమౌతాయే అదియే విద్య.
- **అవిద్యా –** ఏ ఏ అభ్యాసములు దృశ్యాభిమానము వృద్ధి చెందడానికి కారణములౌతాయో అదియే అవిద్య.
- **జాగ్రత్ –** మనస్సు, బుద్ధి, చిత్త అహంకారము, పంచకర్మేంద్రియములు, పంచ జ్ఞానేంద్రియములు వాటి వాటి విషయములను స్వీకరించినప్పటికి, మనస్సు బాహ్యవిషయానుభవాన్ని కలిగి ఉండడమే జాగ్రత్.
- **స్వప్నము –** పదునాలుగు కరణములు వాసనముల కారణంగా బాహ్యవస్తురహితంగా, ఊహామాత్రంగా ఉండడము అనగా విషయముల అంతరభావనయే స్వప్నము.
- **సుషుప్తి –** పదునాలుగు కరణములు కూడా శబ్దస్పర్శాది విషయములను ఏ మాత్రం పొందనప్పుడు అది ఆత్మ యొక్క సుషుప్తి. భావనలకు విశ్రాంతి ఇచ్చిన జడస్థితి యొక్క అనుభవమే సుషుప్తి.

- ❖ **తురీయం** – ఆత్మ జాగ్రత్, స్వప్న, సుషుప్తి సంబంధించిన భావసమూహములకు సాక్షిగా ఉంటూ భావరహితమై ఉంటుందో అది తురీయస్థితి.

- ❖ **అన్నమయకోశము** – ఆహారము చేత నిర్మితమైన ఈ భౌతికదేహము ఆత్మ యొక్క అన్నమయకోశము. ఇంద్రియములు, ఇంద్రియానుభవముల సమన్వయము అన్నమయకోశములో అంతర్భాగము.

- ❖ **ప్రాణమయకోశము** – పంచప్రాణములు, పంచ ఉపప్రాణములు అన్నమయ కోశము నందు వర్తిస్తూ ఉన్నప్పుడు అది ప్రాణమయకోశముగా పిలివబడుతుంది.

- ❖ **మనోమయకోశము** – అన్నమయ, ప్రాణమయకోశములతో కలసి ఉన్న ఆత్మ, 14 కరణములతో శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ విషయములను సంకల్పించటము అను ధర్మము నిర్వర్తిస్తున్నప్పుడు అది మనోమయకోశము.

- ❖ **విజ్ఞానమయకోశము** – ఆత్మ (జీవాత్మ) అన్నమయ, ప్రాణమయ, మనోమయ కోశములను కలుపుకొని, వాటిలోని విశేషములను తెలుసుకొనుట అను విశేషజ్ఞాతత్త్వమును భావిస్తున్నప్పుడు విజ్ఞానమయకోశమని చెప్పబడుతుంది.

- ❖ **ఆనందమయకోశము** – అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయకోశములు కలిగినదై, ఆ నాలిగింటి యొక్క కారణజ్ఞానమును తనయందు అణిగి ఉన్నప్పుడు ఆనందమయకోశంగా చెప్పబడుతుంది.

- ❖ **కర్తా** – ఆత్మ తన బుద్ధి అను ఉపకరణాన్ని ఉపయోగించి సుఖ–దుఃఖభావ విభాగములను కల్పించుకొంటున్నది. ఆ సుఖదుఃఖబుద్ధియే కర్త అవుతున్నది.

- ❖ **జీవః** – దేహాత్మ బుద్ధి కలవాడు జీవుడు.

❖ **పంచవర్గః** – 1. అంతరంగచతుష్టయము, 2. ప్రాణములు, 3. త్రిగుణములు, 4. పంచభూతములు, 5. పుణ్యపాపద్వందములు – ఈ అయిదు పంచవర్గములు. పంచవర్గలను ఏ అంశతో ధారణ చేస్తుందో అది లింగశరీరము లేక హృదయగ్రంథి అని పిలవబడుతుంది.

❖ **క్షేత్రజ్ఞః** – హృదయగ్రంథి యందు ప్రకాశమానుడైన చైతన్యమును క్షేత్రజ్ఞుడు అని అంటారు.

❖ **సాక్షీ** – జ్ఞాతా, జ్ఞానము, తెలియబడునది ఈ మూడింటి రాకపోకలు ఎవరిచే తెలుసుకోబడుతూ, అవన్నీ తనవే అయినప్పటికీ తాను మాత్రం రాకపోకలు లేనిదై ఉన్నదో అదే సాక్షి.

❖ **కూటస్థః** – బ్రహ్మాదిపిపీలికాపర్యంతం సర్వప్రాణుల బుద్ధికిసాక్షి అయిఉన్నట్టి తత్త్వము కూటస్థము.

❖ **అంతర్యామీ** – దృశ్యము నుండి కూటస్థము వరకు గల సర్వభేదములను సూత్రములోని దారము వలె అంతరంగా విస్తరించి ఉన్న ఆత్మయే అంతర్యామి.

❖ **ప్రత్యగాత్మా** – సర్వ ఉపాధులకు వినిర్ముక్తమైనది, సర్వమునకు వేరై ఉన్న విజ్ఞాన చిన్మాత్ర స్వభావాత్మ జీవునకు స్వానుభవమై భాసిస్తూ ఉన్నప్పుడు నీవు, అతడు, అది తానే అయ్యి ఉన్నది అనునదే ప్రత్యగాత్మ.

❖ **పరమాత్మా** – దేశ–కాల–వస్తు–నిమిత్తములు అను నాల్గింటిని తనకు వేరైనవిగా దర్శిస్తూ, తన యొక్క కేవలీ స్వరూపము నుండి ఏమాత్రము జారకుండా ఉన్నదో, అట్టి ఆత్మ యొక్క అవ్యభిచార తత్ పదార్థస్వానుభవమే పరమాత్మగా కీర్తింపబడుతున్నది. ఆత్మయొక్క జీవ – బ్రహ్మైక్య అఖండరూపభావమే పరబ్రహ్మము. బ్రహ్మ – ఆత్మయే బ్రహ్మై ఉన్నది.

❖ **పదార్థాః –** పదార్థములు 1. సతే, 2. అసత్, మిథ్య అని మూడు రకములు.

❖ **మాయా –** ఇది ఇట్టిది అని నిర్వచించి చెప్పలేని వ్యవహారభేదత్వముతో కూడినది. వస్తుతః ఏద్దైతో లేదో అదే మాయ. మాయ యొక్క వాస్తవస్వరూపం అజ్ఞానమే.

వీటితో పాటు ఆత్మతత్త్వమును తెలిసిన మహనీయుల తెలిపిన బ్రహ్మము యొక్క స్థితి, నేను ఎవరు, అది నేను, నేను కర్తను కాదు మొదలగు విషయములు కూడా తెలుపబడ్డాయి. ఈ విధంగా ఈ ఉపనిషత్తు సర్వ ఉపనిషత్తులకు సారమై విరాజిల్లుతున్నది.

స్వస్తి

# సర్వసారోపనిషత్

శ్లో. సమస్తవేదాంతసారసిద్ధాంతార్థకలేవరం ।
వికలేవరకైవల్యం రామచంద్రపదం భజే ॥

శ్లో. సర్వసారం నిరాలంబం రహస్యం వజ్రసూచికం ।
తేజోనాదధ్యానవిద్యాయోగతత్త్వాత్మబోధకమ్ ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ సర్వసారోపనిషత్ ప్రారంభః**

ఓం కథం బంధః కథం మోక్షః కా విద్యా కాఽవిద్యేతి ।
జాగ్రత్స్వప్నసుషుప్తితురీయం చ కథం । అన్నమయః
ప్రాణమయః మనోమయః విజ్ఞానమయానందమయః కోశాః కథం ।
కర్తా జీవః పంచవర్గః క్షేత్రజ్ఞః సాక్షీ కూటస్థోఽన్తర్యామీ కథం ।
ప్రత్యగాత్మా పరాత్మా మాయా చేతి కథం । ఆత్మేశ్వరజీవః
అనాత్మనాం దేహాదీనామాత్మత్వేనాభిమన్యతే సోఽభిమాన
ఆత్మనో బంధః । తన్నివృత్తిర్మోక్షః । తదభిమానం కారయతి
యాఽవిద్యా । సోఽభిమానో యయాభి నివర్తతే సా విద్యా ।
మన ఆదిచతుర్దశకరణైః పుష్కలైరాదిత్యాద్యనుగృహీతైః
శబ్దాదీన్విషయాన్ స్థూలాన్యదోపలభతే తదాత్మనో జాగరణం ।
తద్వాసనాసహితైశ్చతుర్దశకరణైః శబ్దాద్యభావేఽపి
వాసనామయాంఛబ్దాదీన్యదోపలభతే తదాత్మనః స్వప్నం ।

చతుర్దశకరణో పరమాద్విశేషవిజ్ఞానాభావాద్యదా శబ్దాదీన్నోపలభతే తదాత్మనః సుషుప్తం । అవస్థాత్రయభావాభావసాక్షీ స్వయంభావరహితం నైరంతర్యం చైతన్యం యదా తదా తురీయం చైతన్యమిత్యుచ్యతే । అన్నకార్యాణాం కోశానాం సమూహోఽన్నమయః కోశ ఉచ్యతే । ప్రాణాదిచతుర్దశవాయుభేదా అన్నమయకోశే యదా వర్తంతే తదా ప్రాణమయః కోశ ఇత్యుచ్యతే । ఏతత్కోశద్వయసంసక్తం మన ఆది చతుర్దశకరణైరాత్మా శబ్దాదివిషయసంకల్పాదీంధర్మాన్యదా కరోతి తదా మనోమయః కోశ ఇత్యుచ్యతే । ఏతత్కోశత్రయసంసక్తం తద్గతవిశేషజ్ఞో యదా భాసతే తదా విజ్ఞానమయః కోశ ఇత్యుచ్యతే । ఏతత్కోశచతుష్టయం సంసక్తం స్వకారణాజ్ఞానే వటకణికాయామివ వృక్షో యదా వర్తతే తదానందమయః కోశ ఇత్యుచ్యతే । సుఖదుఃఖబుద్ధ్యా శ్రేయోఽన్తః కర్తా యదా తదా ఇష్టవిషయే బుద్ధిః సుఖబుద్ధిరనిష్టవిషయే బుద్ధిర్దుఃఖబుద్ధిః । శబ్దస్పర్శరూపరసగంధాః సుఖదుఃఖహేతవః । పుణ్యపాపకర్మానుసారీ భూత్వా ప్రాప్తశరీరసంయోగం అప్రాప్తశరీరసంయోగమివ కుర్వాణో యదా దృశ్యతే తదోపహితజీవ ఇత్యుచ్యతే । మన ఆదిశ్చ ప్రాణాదిశ్చేచ్ఛాదిశ్చ సత్త్వాదిశ్చ పుణ్యాదిశ్చైతే పంచవర్గా ఇత్యేతేషాం పంచవర్గాణాం ధర్మీభూతాత్మా జ్ఞానాదృతే న వినశ్యత్యాత్మసన్నిధౌ నిత్యత్వేన ప్రతీయమాన ఆత్మోపాధిర్యస్తల్లింగశరీరం హృద్గ్రంథిరిత్యుచ్యతే తత్ర యత్ప్రకాశతే చైతన్యం స క్షేత్రజ్ఞ ఇత్యుచ్యతే । జ్ఞాతృజ్ఞానజ్ఞేయానామావిర్భావతిరోభావజ్ఞాతా స్వయమావిర్భావతిరోభావరహితః స్వయంజ్యోతిః సాక్షీత్యుచ్యతే । బ్రహ్మాదిపిపీలికాపర్యంతం సర్వప్రాణిబుద్ధిష్వవశిష్టతయోపలభ్యమానః సర్వప్రాణిబుద్ధిస్థో యదా తదా కూటస్థ ఇత్యుచ్యతే ।

కూటస్థాద్యుపహితభేదానాం స్వరూపలాభహేతుర్భూత్వా మణిగణే సూత్రమివ సర్వక్షేత్రేష్వనుస్యూతత్వేన యదా ప్రకాశత ఆత్మా తదాంతర్యామీత్యుచ్యతే । సర్వోపాధివినిర్ముక్తః సువర్ణవద్విజ్ఞానఘనశ్చిన్మాత్రస్వరూప ఆత్మా స్వతంత్రో యదావభాసతే తదా త్వంపదార్థః ప్రత్యగాత్మేత్యుచ్యతే । సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ । సత్యమవినాశి । నామదేశకాలవస్తునిమిత్తేషు వినశ్యత్సు యన్న వినశ్యతి తదవినాశి । జ్ఞానం నామోత్పత్తివినాశరహితం నైరంతర్యం చైతన్యం జ్ఞానముచ్యతే । అనంతం నామ మృద్వికారేషు మృదివ స్వర్ణవికారేషు స్వర్ణమివ తంతువికారేషు తంతురివావ్యక్తాదిసృష్టిప్రపంచేషు పూర్ణం వ్యాపకం చైతన్యమనంతమిత్యుచ్యతే । ఆనందో నామ సుఖచైతన్యస్వరూపోఽపరిమితానంద సముద్రోఽవశిష్టసుఖస్వరూపశ్చానంద ఇత్యుచ్యతే । ఏతద్వస్తుచతుష్టయం యస్య లక్షణం దేశకాలవస్తునిమిత్తేశ్వవ్యభిచారీ తత్పదార్థః పరమాత్మేత్యుచ్యతే । త్వంపదార్థాదౌపాధికాత్ తత్పదార్థాదౌపాధిక భేదాద్విలక్షణమాకాశవత్సూక్ష్మం కేవలసత్తామాత్రస్వభావం పరం బ్రహ్మేత్యుచ్యతే । మాయా నామ అనాదిరంతవతీ ప్రమాణాప్రమాణసాధారణా న సతీ నాసతీ న సదసతీ స్వయమధికా వికారరహితా నిరూప్యమాణా సతీతరలక్షణశూన్యా సా మాయేత్యుచ్యతే । అజ్ఞానం తుచ్ఛాప్యసతీ కాలత్రయేఽపి పామరాణాం వాస్తవీ చ సత్త్వబుద్ధిర్లౌకికానామిదమిత్థమిత్యనిర్వచనీయా వక్తుం న శక్యతే ।

నాహం భవామ్యహం దేవో నేంద్రియాణి దశైవ తు ।
న బుద్ధిర్న మనః శశ్వన్నాహంకారస్తథైవ చ ॥ ॥ 1 ॥

అప్రాణో హ్యమనాః శుభ్రో బుద్ధ్యాదీనాం హి సర్వదా ।
సాక్ష్యహం సర్వదా నిత్యశ్చిన్మాత్రోఽహం న సంశయః ॥ ॥ 2 ॥

నాహం కర్తా నైవ భోక్తా ప్రకృతేః సాక్షిరూపకః ।
మత్సాన్నిధ్యాత్ప్రవర్తంతే దేహాద్యా అజడా ఇవ ॥ ॥ 3 ॥

స్థాణుర్నిత్యః సదానందః శుద్ధో జ్ఞానమయోఽమలః ।
ఆత్మాహం సర్వభూతానాం విభుః సాక్షీ న సంశయః ॥ ॥ 4 ॥

బ్రహ్మైవాహం సర్వవేదాంతవేద్యం
నాహం వేద్యం వ్యోమవాతాదిరూపం ।
రూపం నాహం నామ నాహం న కర్మ
బ్రహ్మైవాహం సచ్చిదానందరూపం ॥ ॥ 5 ॥

నాహం దేహో జన్మమృత్యు కుతో మే
నాహం ప్రాణః క్షుత్పిపాసే కుతో మే ।
నాహం చేతః శోకమోహౌ కుతో మే
నాహం కర్తా బంధమోక్షౌ కుతో మ । ఇత్యుపనిషత్ ॥

సమస్తవేదాంతసారసిద్ధాంతార్థకలేవరం ।
వికలేవరకైవల్యం రామచంద్రపదం భజే ॥

సర్వసారం నిరాలంబం రహస్యం వజ్రసూచికం ।
తేజోనాదధ్యానవిద్యాయోగతత్త్వాత్మబోధకమ్ ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి సర్వసారోపనిషత్తుసమాప్తః**